aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTVNETWORK

తెలుగు దినపత్రిక

నమస్తే
మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

శుక్రవారం
27-02-2026
సంపుటి : 01 సంచిక : 28 పేజీలు : 08 వెల : ₹ 5/-
RNI NO : TGTEL/26/A0738

Published From HYDERABAD,VIJAYAWADA తెలంగాణ , ఆంధ్రప్రదేశ్. www.mahaaprabha.com MAHAAPRABHA.DAILY

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com



అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం
చిమ్ముతున్న బీఆర్ఎస్

- కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం
- సీబీఐ విచారణ కోరినా పట్టించుకోని బీజేపీ
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల అవినీతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం

-మిగతా 3 లో

ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

- వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం



ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో
రాజీ పడొద్దు

భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్, – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు.

-మిగతా 3 లో



సెమీస్ రేసులో టీమిండియా..!

పాండ్యా, అభిషేక్ మెరుపులు..

- భారత్ చేతిలో జింబాబ్వే 72 పరుగుల తేడాతో ఓటమి
- టీ20 ప్రపంచకప్ 2026 సెమీస్‌కు అడుగుదూరంలో భారత్..!
- టీ20 ప్రపంచకప్ 2026 నుంచి జింబాబ్వే ఔట్

న్యూఢిల్లీ, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

టీ20 ప్రపంచకప్ 2026 సూపర్-8లో టీమిండియా బోణీ కొట్టింది. గురువారం చెన్నైలోని ఎంఏ చిదంబరం క్రికెట్ స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు స్కోరు చేసింది. అనంతరం జింబాబ్వేను 184/6 పరుగులకే పరిమితం చేసింది. ఈ ఫలితంతో సెమీస్ అవకాశాలను మెరుగుపర్చుకుంది.257 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. కానీ ఆ జట్టు ఓపెనర్ బెన్నెట్ మాత్రం చివరి వరకూ పోరాడాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. అతడు మాత్రం నిలబడ్డాడు. చివరకు 59 బంతుల్లో 97 రన్స్ చేసి.. నాటౌట్‌గా నిలిచాడు. అయితే అతడి పోరాటం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది. చివరకు నిర్ణీత 20 ఓవర్లలో జింబాబ్వే 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. 72 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

-మిగతా 3 లో



ఇజ్రాయెల్-భారత్ మధ్య
స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ఇకపై ఇజ్రాయెల్‌లోనూ యూపీఐ సేవలు :

- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోదీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

న్యూఢిల్లీ, – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య



త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు

-మిగతా 3 లో

తెలంగాణలో భారీగా
ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం



హైదరాబాద్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్,

-మిగతా 3 లో

బికినీ దుస్తుల్లోని అమ్మాయిలతో
స్టీఫెన్ హాకింగ్..

- ఎప్‌స్టీన్ ఫైల్స్ ఫోటోల్లో ఖగోళశాస్త్రవేత్త
- బికినీ ధరించిన ఇద్దరు అమ్మాయిలతో ఉన్న ఫోటోను తాజాగా రిలీజ్
- సెక్స్ అఫెండర్ ఎప్‌స్టీన్‌కు చెందిన ఫైల్స్‌లో హాకింగ్ ఫోటో ఉండడం గమనార్హం.

వాషింగ్టన్ – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

మోటార్ న్యూరాన్ వ్యాధితో బాధపడుతూ.. వీల్ చైర్ నుంచే విశ్వరహస్యాలను చేధించిన స్టీఫెన్ హాకింగ్ కూడా జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు చిక్కారు. బ్రిటీష్ ఖగోళ శాస్త్రవేత్త హాకింగ్.. బికినీ ధరించిన ఇద్దరు అమ్మాయిలతో ఉన్న ఫోటోను తాజాగా రిలీజ్ చేశారు. ఆ ఫోటోను ఎప్‌స్టీన్ ఫైల్స్ నుంచి బయటకు తీసినట్లు తెలిసింది. సెయింట్ థామస్‌లోని రిట్జ్ కార్లటన్ హోటల్‌లో జరిగిన సైన్స్ సదస్సు సమయంలో 2006లో ఆ ఫోటో తీసినట్లు అంచనా వేస్తున్నారు. సూర్యరశ్మి కోసం సేదతీరే కుర్చీపై వాలిన హాకింగ్ చేతిలో కాక్‌టెయిల్ ఉన్నది. హాకింగ్ దగ్గర అటూ ఇటూ నిలుచున్న ఇద్దరు అమ్మాయిలు

-మిగతా 3 లో

తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు..



- మంచిర్యాల, ఆసిఫాబాద్‌లలో కంపించిన భూమి..
- రిక్టర్ స్కేల్‌పై 3.9 తీవ్రత

హైదరాబాద్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

తెలంగాణలో ఇటీవల హైదరాబాద్‌లో ఉదయం భూ ప్రకంపనలు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. గాజులరామారంలో భూమి కంపించినట్లు స్థానికులు వెల్లడించారు. భూమి కంపించడంతోపాటు భాల్ శబ్దం వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి రాష్ట్రంలో భూకంపం రావడం తీవ్ర కలకలం రేపుతోంది. మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బుధవారం అర్ధరాత్రి భూమి కంపించినట్లు స్థానికులు వెల్లడించారు. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.9గా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంప కేంద్రం మంచిర్యాల జిల్లాకు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర సరిహద్దుల్లోనూ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు స్థానికులు వెల్లడించారు. మరోవైపు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. బెజ్జూర్ మండలం మర్రిది గ్రామంలో 3 సెకన్ల పాటు భూమి కంపించినట్లు పేర్కొన్నారు. ఈ భూకంప తీవ్రతకు ఇళ్లలో ఉన్న వస్తువులు ఒక్కసారిగా కిందపడ్డాయని వివరించారు.ఇక అర్ధరాత్రి పూట భూమి కంపించడంతో..

-మిగతా 3 లో

పేదలపై ప్రతాపం.. పెద్దలపై ప్రేమా?

మీరు వెళ్తారా? నన్నే వెళ్లమంటారా?

- అధికారులకు చంద్రబాబు అల్టిమేటమ్
- శ్రీకాకుళం నగరంలో ప్రబలిన డయోరియా
- రాజమండ్రి పాలకల్తీ ఘటనలో ఆరుగురు మృతి
- సమీక్షలో అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం



ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

- సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు
- 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ
- సెన్సార్ బోర్డును తప్పపట్టిన హైకోర్టు



తిరువనంతపురం, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ తగిలింది. సినిమా ప్రచార చిత్రంలో కేరళను తప్పగా చూపించారని, మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల వేదికగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా విడుదలపై స్టే విధించాలని, సెన్సార్ సర్టిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తీరును హైకోర్టు తప్పపట్టింది. సినిమా పునఃపరిశీలించాల్సిందిగా జస్టిస్ కురియన్ థామస్ సీబీఎఫ్‌సీకి

-మిగతా 3 లో

తప్పు చేయకపోతే మంత్రులు ఎందుకు రాలేదు

- ముఖ్యమంత్రి కుటుంబసభ్యులే కబ్జాదారులు
- అండగా ఉంటాం..అధైర్యపడకండి
- ఖమ్మం భూదాన్ నిర్వాసితులకు కేటీఆర్ భరోసా

గాంధీచౌక్ – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కాదని, కుంభకోణాల రాజ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు ఇప్పటికే కోట్లాది రూపాయల పలు కుంభకోణాలకు తమ పార్టీ వెలుగులోకి తెచ్చిందని తెలిపారు. పేదల పట్ల దమనకాండ చేస్తున్న ప్రభుత్వం పెద్దలకు మాత్రం ఊడిగంచేస్తున్నదని మండిపడ్డారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల ఇండ్లను పరిశీలించేందుకు ఖమ్మంనగరానికి గురువారం ఆయన వచ్చారు. సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులతో

-మిగతా 3 లో



ఒక్క రీల్‌కు రూ.80,000.. రీల్స్ కోసం ఆఫర్లు ఇస్తున్న పార్టీలు

-ఎన్నికల నేపథ్యంలో
బెంగాల్‌లో ఇన్‌ఫ్లూయెన్సర్లకు భలే డిమాండ్
-ఎన్నికల ప్రచారంలో కొత్త పుంతలు

కోల్‌కతా, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న పశ్చిమ బెంగాల్‌లో పార్టీలు తమ ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. గోడలపై రాతలు, కరపత్రాలు, పేపర్ ప్రకటనలు వంటి సంప్రదాయ ప్రచారాన్ని వదిలి ప్రధాన పార్టీలు అన్నీ సోషల్ మీడియా బాట పట్టాయి. ఈ క్రమంలో తమ పార్టీ ప్రచారానికి ఇన్‌ఫ్లూయెన్సర్లను వాడుకోవాలని అధికార టీఎంసీ, విపక్ష బీజేపీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో సామాజిక మాధ్యమ ఇన్‌ఫ్లూయెన్సర్లకు మంచి డిమాండ్ ఏర్పడింది. అన్ని పార్టీల వారు తమకు అనుకూలంగా రీల్స్ (స్వల్ప వ్యవధి వీడియోలు) చేయమంటూ వారిని కోరుతున్నారు. ఒక్కో రీల్‌కు రూ. 25 వేల నుంచి 80 వేల వరకు చెల్లిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారు. దీని కోసం ఆరు నెలల ముందు నుంచే ప్రయత్నాలు జరిగాయి. ఈ క్రమంలోనే గత ఏడాది



నవంబర్‌లో కోల్‌కతాలో బీజేపీ ఒక హోటల్‌లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి 60 మంది ఇన్‌ఫ్లూయెన్సర్లు హాజరయ్యారు.

ఫాలోవర్లను బట్టి పేమెంట్

ఇన్‌ఫ్లూయెన్సర్లను నానో, మైక్రో, మెగా క్యాటగిరీలుగా విభజించి వారి ఫాలోవర్ల సంఖ్యను బట్టి పేమెంట్‌ను నిర్ణయిస్తున్నారు. 10 వేల లోపు ఫాలోవర్లు ఉన్న వారు నానో, 10,000 నుంచి లక్ష ఫాలోవర్లు ఉన్న వారు మైక్రో, 10 లక్షల కన్నా ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్న వారిని మెగా ఇన్‌ఫ్లూయెన్సర్ల క్యాటగిరీలో చేర్చారు. అయితే తాము ప్రచారం కోసం ఏ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను సంప్రదించలేదని అటు బీజేపీ, ఇటు టీఎంసీ ఖండించడం విశేషం. సోషల్ మీడియా ప్రచారానికి తమ వద్ద నిధులే లేవంటూ కాంగ్రెస్ చేతులెత్తేసింది. కాగా, పార్టీలకు ప్రచారం చేయడంపై ఈ ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని, ఎన్నికల సమయంలోనే పార్టీలకు ప్రచారం చేసి నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని కొందరు పేర్కొంటుండగా, ఇది నైతికతతో కూడి వ్యవహారమని ఇంకొకరు అంటున్నారు. పైగా తమ ఫాలోవర్లుగా అన్ని పార్టీల వారు ఉంటారని, ఒక పార్టీకి ప్రచారం చేస్తే మిగతా పార్టీల వారు కోపంతో తమ చానెల్‌ను అన్‌సబ్‌స్క్రైబ్ చేసే ప్రమాదం ఉందన్నారు. అంటే తాత్కాలిక ప్రయోజనం కోసం వెళితే దీర్ఘకాలంలో తాము నష్టపోతామని మరికొందరు పేర్కొన్నారు.

సిమ్ లేకపోతే వాట్సాప్ పనిచేయదు..

-మార్చి 1 నుంచి అమలు
-గడువు పొడిగించబోమన్న కేంద్రం

న్యూఢిల్లీ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

మెసేజింగ్ యాప్ వాట్సాప్‌పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ నెల 28వ తేదీ తర్వాత సిమ్ లేకుండా వాట్సాప్ పనిచేయదు. వాట్సాప్ వాడాలంటే సిమ్ తప్పనిసరిగా ఉండాలంటూ జారీచేసిన 'సిమ్ అనివార్యం' నిబంధనకు ఫిబ్రవరి 28 డెడ్‌లైన్‌గా కేంద్రం గతంలో ప్రకటించింది. ఈ డెడ్‌లైన్‌ను పొడిగించబోమని కేంద్రం స్పష్టంచేసింది. జాతీయ భద్రతకు, సైబర్ నేరగాళ్ల నుంచి యూజర్లను కాపాడేందుకే వీటిని అమలులోకి తెస్తున్నట్టు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కొత్త నిబంధనల ప్రకారం వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్,



స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరాట్టై, జోష్ లాంటి సామాజిక మాధ్యమాల వినియోగానికి మొబైల్ ఫోన్‌లో తప్పనిసరిగా సిమ్ ఉండాల్సిందే.అలాగే కంప్యూటర్‌లో లాగిన్ చేసిన వాట్సాప్ కూడా ఆరు గంటల తర్వాత ఆటోమేటిక్‌గా లాగౌట్ అయిపోతుంది. సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి ఈ విధానం ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మార్చి 1వ తేదీ నుంచి వాట్సాప్ నిబంధనలు కూడా మారిపోతున్నాయి. గతంలో మొబైల్ నుంచి సిమ్ తొలగించినా వాట్సాప్ యాప్ యథావిధిగా పనిచేసేది. అయితే మార్చి 1 నుంచి రిజిస్టరైన సిమ్ తప్పనిసరిగా మొబైల్‌లో ఉండాలి. పైగా అది క్రియాశీలకంగా (అంటే రీచార్జి చేసి) ఉండాలి. అలాగే గతంలో పర్సనల్ కంప్యూటర్లలో వాట్సాప్‌ను లాగిన్ చేస్తే అది ఎన్ని రోజులైనా క్రియాశీలకంగా ఉండేది. కొత్త నిబంధన ప్రకారం ఆరు గంటల తర్వాత అది ఆటోమేటిక్‌గా లాగౌట్ అయిపోతుంది. గతంలో ఎక్కడి నుంచైనా ఓటీపీని ఉపయోగించి వాట్సాప్‌కు లాగిన్ అయ్యే వారు. ఇప్పుడు సిమ్ లేకపోతే వాట్సాప్ పనిచేయదు.

48 గంటల్లోగా రద్దు చేసుకుంటే అదనపు చార్జీలుండవ్!

రిఫండ్ నిబంధనలు సవరణ

న్యూఢిల్లీ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

ఇకపై విమాన ప్రయాణికులు టికెట్ బుక్ చేసుకున్న 48 గంటల్లోపు ఎలాంటి అదనపు చార్జీలు చెల్లించకుండానే టికెట్‌ను రద్దు చేసుకోవచ్చు, లేదా మార్పు చేసుకోవచ్చు. అయితే పలు షరతులు వర్తిస్తాయి. ఈ మేరకు డీజీసీఏ టికెట్ రిఫండ్ నిబంధనలను సవరించింది. టికెట్‌బుక్ చేసుకున్న తర్వాత 48 గంటలపాటు విమానయాన సంస్థలు 'లుక్ ఇన్ ఆప్షన్'ను ఇవ్వాలి. ఈ గడువులో ప్రయాణికులు ఎలాంటి అదనపు చార్జీలు చెల్లించకుండానే టికెట్‌ను రద్దు చేసుకోవచ్చు. లేదా మార్పు చేసుకోవచ్చు. అయితే



ఎంచుకున్న కొత్త తేదీలో టికెట్ ధరలో మార్పులు ఉంటే, ఆ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. దేశీయ విమానాల్లో ప్రయాణ తేదీకి 7 రోజులు ఉండగా బుక్ చేసుకున్న టికెట్‌కు ఈ లుక్ ఇన్ ఆప్షన్ వర్తించదు.అలాగే అంతర్జాతీయ విమానాలకు ప్రయాణ తేదీ 14 రోజులు ఉండగా బుక్ చేసుకున్న టికెట్‌కు కూడా ఈ సౌలభ్యం వర్తించదు. ట్రావెల్ ఏజెంట్ లేదా వారి పోర్టల్స్ ద్వారా టికెట్ బుక్ చేసుకుంటే రిఫండ్ బాధ్యత విమానయాన సంస్థలదే. 14 రోజుల్లోగా రిఫండ్‌ను పూర్తిచేయాల్సి ఉంటుంది. విమానాయాన సంస్థ అధికారిక వైబ్‌సైట్ ద్వారా టికెట్ బుక్ చేసుకున్నవారు 24 గంటల్లోపు తమ పేరులో మార్పులు ఉంటే చేయమని కోరవచ్చు. వారి నుంచి అదనపు చార్జీ వసూలు చేయరాదు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా టికెట్ రద్దు చేసే నిబంధనల్లోనూ డీజీసీఏ సవరణలు చేసింది. ప్రయాణికుడు లేదా అదే పీఎన్‌ఆర్ నంబర్ ఉన్న టికెట్‌లో పేరు ఉండే కుటుంబసభ్యులు ప్రయాణ తేదీ నాడు దవాఖానలో చేరినట్టయితే రిఫండ్ లేదా క్రెడిట్ షెల్ ఆప్షన్‌ను కోరవచ్చు.

పాక్‌పై అఫ్ఘాన్ ప్రతీకార దాడులు

కాబూల్ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)



ఇటీవల తమపై జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్ సరిహద్దు పోస్ట్‌లపై సైనిక చర్యలను ప్రారంభించినట్టు ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆఫ్ఘనిస్థాన్ ఇస్లామిక్ ఎమిరేట్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ పాకిస్థాన్ మిలిటరీ పదేపదే పాల్పడే కవ్వింపు చర్యలు, ఉల్లంఘనలకు సమాధానంగా వివాదాస్పద డ్యురాండ్ రేఖ వెంబడి పెద్దయెత్తున ప్రతీకార దాడులు ప్రారంభించామని చెప్పారు.ఇప్పటికే అఫ్ఘాన్ యోధులు పలు పాకిస్థాన్ మిలిటరీ స్థావరాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. తమ దాడిలో పలువురు పాక్ జవాన్లు మరణించారని, మరికొందరిని బంధించామని వెల్లడించారు.

చిక్కుల్లో చిదంబరం.. ఈడీ విచారణకు అనుమతి

న్యూఢిల్లీ, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)



ఐఎన్‌ఎక్స్ మీడియా, ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ డీల్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరం మరిన్ని చిక్కులు ఎదుర్కొనబోతున్నారు. ఆయనకు వ్యతిరేకంగా ఈడీ ప్రాసిక్యూషన్ అనుమతి ఉత్తర్వును కోర్టులో దాఖలు చేసింది. దీంతో పీఎంఎల్‌ఏ చట్టం కింద నమోదైన ఆరోపణలకు సంబంధించి ఈడీ ఆయన్ని విచారించనున్నది. ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో సీబీఐ 2017లో కేసు నమోదుచేయగా, ఆ తర్వాత ఈడీ పీఎంఎల్‌ఏ కేసు నమోదుచేసింది. దీంట్లో చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరం నిందితులుగా ఉన్నారు

రేపటి నుంచి బాలికలకు హెచ్‌పీవీ టీకా



న్యూఢిల్లీ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

గర్భాశయ క్యాన్సర్ నివారణకు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం శనివారం ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా కౌమార బాలికలకు వేసే ఈ టీకాల పంపిణీని ప్రధాని నరేంద్ర మోదీ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ప్రారంభించనున్నారు. దేశంలో 14 ఏండ్లు దాటిన ప్రతి బాలికకూ ఈ టీకా వేయనున్నారు.వచ్చే 90 రోజుల్లో 15 ఏండ్లు దాటిన వారు కూడా ఉచితంగా టీకా పొందేందుకు అర్హులని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా దాదాపు 30 వేల కేంద్రాల్లో 90 రోజులపాటు ప్రతిరోజూ టీకా పంపిణీ జరుగుతుందని పేర్కొన్నది. అన్ని ప్రభుత్వ దవాఖానలు, ఆరోగ్య కేంద్రాల్లో టీకా అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఆ తరువాత టీకాల పంపిణీ కేంద్రాల్లో వారానికి రెండు రోజులు ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చని వివరించింది.

ఇకపై గ్రేడ్ ఆధారిత డ్రైవింగ్ లైసెన్స్!



న్యూఢిల్లీ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

బాధ్యతాయుత డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గ్రేడ్ ఆధారిత డ్రైవింగ్ లైసెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టడానికి కేంద్రం సిద్ధమవుతున్నది. నిర్దేశిత ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు లైసెన్స్‌ను రద్దు చేయడమూ ఈ విధానంలో భాగం.డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడటం, అధిక వేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నళ్లను పట్టించుకోకపోవడం తదితర కారణాల వల్ల ఏటా దేశంలో 1.8 లక్షల మంది మరణిస్తున్నారని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం తెలిపారు. చాలామందికి చట్టమంటే భయం, గౌరవం లేకుండా పోయిందని, అందుకే తాము గ్రేడ్‌ల వారీ డ్రైవింగ్ లెసెన్స్‌ల విధానాన్ని ప్రవేశపెడతామని ఆయన చెప్పారు.

ఢిల్లీ పోలీస్ x హిమాచల్ పోలీస్

యూత్ కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్‌లో హైడ్రామా
ఢిల్లీ పోలీసులను నిర్బంధించిన హిమాచల్ ప్రదేశ్ పోలీసులు



సిమ్లా - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో బుధవారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఢిల్లీలోని ఏఐ సమ్మిట్‌లో అర్ధనగ్నంగా నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేయడానికి వచ్చిన ఢిల్లీ పోలీసులకు, హిమాచల్ ప్రదేశ్ పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులను హిమాచల్ పోలీసులు నిర్బంధించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీ పోలీసులు ముగ్గురు వ్యక్తులను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని హిమాచల్ పోలీసులు ఆరోపించారు.తర్వాత నిర్బంధంలో ఉన్న ఢిల్లీ పోలీసులను సిమ్లాలోని షోగీ బారియర్ నుంచి విడుదల చేయడంతో గురువారం ఉదయం వారు ముగ్గురు యూత్ కాంగ్రెస్ నేతలతో పాటు ఢిల్లీకి బయలుదేరారు. తాము సిమ్లాకు వెళ్లి ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేశామని, వారిని ఢిల్లీ తరలించడానికి ట్రాన్సిట్ రిమాండ్ కోసం సిమ్లాలోని స్థానిక కోర్టును ఆశ్రయించగా, హిమాచల్ పోలీసులు తమను నిర్బంధించారని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

దేశంలో త్రిభాషా సూత్రం అమలు..

- 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం



న్యూఢిల్లీ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)

దేశంలో త్రి భాషా సూత్రం అమలుకు రంగం సిద్ధమవుతున్నది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 సిఫార్సుల మేరకు 2026-27 విద్యా సంవత్సరం నుంచి దీనిని అమలు చేయాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయించిందని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కొత్త ప్రతిపాదన ప్రకారం.. 6వ తరగతి విద్యార్థులు మూడు భాషలను ఎంచుకోవాల్సి ఉంటుంది. అందులో రెండు కచ్చితంగా భారతీయ భాషలై ఉండాలి. అయితే ఈ కొత్త విధానంలో ఇంగ్లిష్‌ను విదేశీ భాషగా పరిగణిస్తారు. ఇప్పటికే 6వ తరగతిలో ఆంగ్ల భాషను బోధిస్తున్నందున దీనిని విదేశీ భాషగా లెక్కకడతారు. వీటితో పాటు రెండు భారతీయ భాషలను విద్యార్థులు ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం 8వ తరగతి వరకే అమలవుతుందని పేర్కొంటున్నా, 9, 10 తరగతులకు కూడా కొనసాగుతుందని చెబుతున్నారు. అంటే 2031 నాటికి 10వ తరగతి బోర్డ్ పరీక్ష రాసే విద్యార్థులు మూడో భాషా పరీక్షను కూడా రాయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు విద్యార్థులు రెండు భాషా పేపర్లకు మాత్రమే హాజరవుతున్నారు.

సెమీస్ రేసులో టీమిండియా..!

మొదటి తరువాయి

సూపర్-8లో వరుసగా రెండో మ్యాచులో ఓడిపోయిన జింబాబ్వే.. టోర్నీ సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. లీగ్ స్టేజ్‌లో ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టి.. తదుపరి రౌండ్‌కు అర్హత సాధించిన జింబాబ్వే.. సూపర్-8లో మాత్రం తేలిపోయింది. వెస్టిండీస్, భారత్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే.. టోర్నీ సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. భారీ స్కోరు చేసింది. అభిషేక్ శర్మ (55), హార్దిక్ పాండ్యా (50). తిలక్ వర్మ (44), ఇషాన్ కిషన్ (38) మెరుపులతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. దీంతో టీ20 ప్రపంచకప్ చరిత్రలో తమ అత్యధిక స్కోరు రికార్డు బ్రేక్ చేసింది. 2007 టీ20 ప్రపంచకప్‌లో భారత్.. ఇంగ్లాండ్‌పై 218/4 స్కోరు చేసింది. ఆ మ్యాచులో యువరాజ్ సింగ్.. స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టాడు. తాజా విజయంతో భారత్.. సెమీఫైనల్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. మార్చి 1న వెస్టిండీస్‌తో జరిగే మ్యాచులో టీమిండియా విజయం సాధిస్తే.. నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది.

బికినీ దుస్తుల్లోని అమ్మాయిలతో స్టీఫెన్ హాకింగ్..

మొదటి తరువాయి

బికిని దుస్తుల్లో ఉన్నారు. ఆ ఇద్దరు కూడా కాక్‌టెయిల్ పట్టుకున్నారు.అమెరికా ఫైనాన్షియర్, సెక్స్ అఫెండర్ ఎప్‌స్టీన్‌కు చెందిన ఫైల్స్‌లో హాకింగ్ ఫోటో ఉండడం గమనార్హం. అయితే ఆ ఫైల్స్‌లో సైంటిస్ట్ హాకింగ్‌కు చెందిన చాలా ఫోటోలు ఉన్నట్లు తెలుస్తోంది. సెయింట్ జేమ్స్ దీవిలో ఉన్న ఎప్‌స్టీన్ రిసార్టును విజిట్ చేసిన 21 మంది శాస్త్రవేత్తల్లో హాకింగ్ కూడా ఒకరు. బ్లాక్ హోల్స్ రహస్యాన్ని విప్పిన హాకింగ్‌కు చెందిన 250 ఫోటోలు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నట్లు తెలిసింది. 76 ఏళ్ల వయసులో హాకింగ్ 2018లో మరణించారు. 2006లో ఎప్‌స్టీన్ ఫండింగ్ చేసి నిర్వహించిన ఓ కాన్ఫరెన్స్‌లో హాకింగ్ పాల్గొన్నట్లు తెలిసింది. కరీబియన్ దీవుల్లోని సెయింట్ థామస్‌లో హాకింగ్ పర్యటించిన ఫోటోలు ఉన్నా.. ఇప్పటి వరకు మాత్రం నేరుగా ఎప్‌స్టీన్‌తో దిగిన ఫోటో ఒక్కటి కూడా రిలీజ్ లేదు. హాకింగ్‌తో ఉన్న ఆ ఇద్దరు అమ్మాయిలు.. ఆయనకు సేవ చేసేవారని తెలిసింది. ఓ సందర్భంలో హాకింగ్ జలాంతర్గామిలో ప్రయాణించినట్లు కూడా ఫోటో ఉన్నది. అండర్‌వాటర్ వెసల్‌ను హాకింగ్ కోసం ఎప్‌స్టీన్ మార్పులు చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా రిలీజైన ఫోటోపై హాకింగ్ ఫ్యామిలీ రియాక్ట్ అయ్యింది. ఖగోళ శాస్త్రవేత్త హాకింగ్ పట్ల అనుచితంగా వ్యవహరించడం సరికాదు అని ఫ్యామిలీ పేర్కొన్నది.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

మొదటి తరువాయి

కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత 'ఫెవికల్' బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు. సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పనులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం దమ్ముంటే అసెంబ్లీకి రావాలని ఆయన సవాల్ విసిరారు.

తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు..

అప్పటివరకు గాఢ నిద్రలోకి జారుకున్న ప్రజలు ఒక్కసారిగా లేచి బయటికి పరుగులు తీశారు. గతంలో తమకు ఎప్పుడూ ఇలాంటి భూకంపం అనుభవం ఎదురుకాలేదని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ భూకంప తీవ్రతకు సంబంధించిన సీసీటీవీ వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.మరోవైపు.. కొన్ని నెలల క్రితం కూడా మంచిర్యాల, ఆదిలాబాద్, కరీంనగర్ సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అప్పుడు ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన వద్ద భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు.

ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

మొదటి తరువాయి

సూచించారు. అప్పటివరకూ సినిమా విడుదలపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా ఈ సినిమా రూపొందింది. దీనికి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా నటించారు. ప్రేమ మాయలో పడి కొందరు అమ్మాయిలు.. కన్నవాళ్లను ఎదురించి తమ ప్రియుడితోనే జీవితం అనుకుని దూరమవుతుంటారు. కానీ రోజులు గడుస్తున్నకొద్దీ ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఎవరికీ చెప్పుకోలేని హింసని భరిస్తుంటారు. అలాంటి నిజజీవిత కథాంశంతో 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' రూపొందింది. ఫిబ్రవరి 27న ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ హైకోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం వాయిదా పడింది.

మీరు వెళ్తారా? నన్నే వెళ్లమంటారా?

- అధికారులకు చంద్రబాబు అల్టిమేటమ్
- శ్రీకాకుళం నగరంలో ప్రబలిన డయోరియా
- రాజమండ్రి పాలకల్తీ ఘటనలో ఆరుగురు మృతి
- సమీక్షలో అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం



శ్రీకాకుళం

అధికారులు తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో డయేరియా, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో పాలకల్తీ ఘటనలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆకస్మిక తనిఖీలకు మీరు వెళ్తారా? నేను మొదలు పెట్టాలా?'అని వ్యాఖ్యానించారు. ఆఫీసుల్లో కూర్చుంటే వాస్తవాలు తెలియవని, క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు.'క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి మాట్లాడితే సమస్యలు తెలుస్తాయి. మీరు వెళ్లకుంటే నేను వెళ్లడం మొదలుపెడతా" అని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో కల్తీ పాల ఘటనలో ఇప్పటి వరకూ ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో 8 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. వీరికి చికిత్స కోసం ముంబయి నుంచి ఔషధాలను తెప్పించినట్టు పేర్కొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దు

మొదటి తరువాయి



ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశించారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక్క మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రిక్రల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం



న్యూయార్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టాగ్గంట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది . ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మొదటి తరువాయి

అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఈగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోదీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి. రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

మొదటి తరువాయి

రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర - మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ - మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ - నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా - జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ - టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ - టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ - మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్- రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ - మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి - హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా - మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి - లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి - యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ - నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

పేదలపై ప్రతాపం..పెద్దలపై ప్రేమా?

మొదటి తరువాయి

మాట్లాడి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బుల్డోజర్ పాలన నడుస్తున్నదని ఆరోపించారు. హైదారాబాద్‌లో కూడా వికలాంగుల ఇండ్లను కూడా కూలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులే కబ్జాదారులు అని, రేవంత్ ప్రభుత్వం వారికి కొమ్ము కాస్తూ పేదలను మాత్రం వీధుల పాలు చేస్తుందని అన్నారు. గాంధీనే ఆదర్శమని చెప్పుకునే రేవంత్‌రెడ్డి పేదల వుసురు పోసుకుంటూ గాడ్సేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం భూదాన్ నిర్వాసితుల విషయంలో తప్పు చేయకపోతే మంత్రులు



సంఘటనా స్థలాన్ని ఎందుకు సందర్శించడం లేదని ప్రశ్నించారు. అసలు భూదాన్ భూమి అంటేనే దానంగా ఇచ్చే భూమి అన్నారు. అటువంటి భూమిలో పేదల ఇండ్లు కూల్చడం ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మన ప్రభుత్వంలో ఇండ్లు నిర్మించి గృహ ప్రవేశం చేయించే బాధ్యత తనదేనన్నారు. అప్పటి వరకు బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తామన్నారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్, పార్టీ ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు తాతా మధు, రేగా కాంతారావు, సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజులతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ట్రంప్ బడా(యి) మాటలు!



అతిశయోక్తులు, అబద్ధాలకు నిలువెత్తు ప్రతీక డోనాల్డ్ ట్రంప్. అతగాడి మీద వ్యక్తిగత కక్షతోనే, మరో కారణంగానో ఇలా చెప్పటం లేదు. మంగళవారం రాత్రి (మనకు బుధవారం) అమెరికా పార్లమెంటును ఉద్దేశించి నూతన సంవత్సర సందర్భంగా (ఏడాది ప్రారంభంలో మన రాష్ట్రపతి, గవర్నర్లు చేసే మాదిరి) చేసిన ప్రసంగంలో ప్రవచించిన అంశాలు అందుకు ఆస్కారమిచ్చాయి. రెండవసారి అధికారానికి వచ్చిన ట్రంప్ తొలి ఏడాది పాలనాతీరును మూడింట రెండొంతుల మంది ఆమోదించటం లేదని ఒక వైపు సర్వేలు చెబుతుండగా వాటిని పూర్వపక్షం చేస్తూ తన పాలన అదరహో అన్నట్లు ఉందని ట్రంప్ గొప్పలు చెప్పుకున్నాడు. వెనుకటికెవడో ఇంటికి వచ్చిన వారి ముందు తన గొప్ప గురించి చెప్పరా అని సేవకుడికి చెబితె 'మా దొరగారి తోటలో మిరియాలు కొబ్బరికాయల్లా ఉంటాయి దొరా' అన్నాడట. మీరు గనుక జోక్యం చేసుకొని ఉండకపోతే భారత్–పాక్ మధ్య అణుయుద్ధం జరిగి మూడున్నర కోట్ల మంది జనం మరణించి ఉండేవారని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తనతో అన్నట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. తన అవసరం రీత్యా పాక్ నేత నిజంగా అలానే అన్నాడేమో అని ఎవరైనా అనుకోవచ్చుగానీ ట్రంప్ చెప్పటమే విపరీతం. మరికొన్నింటిని చూస్తే... అమెరికాలో నేరాల మీద తిరుగులేని విజయం, సరిహద్దుల రక్షణ,గృహనిర్వహణ ఖర్చు తగ్గింపు,ప్రపంచ వేదికలో అమెరికా ప్రతిష్టపెంపు....అంతేనా, అంతా మీరే చేశారన్న బొమ్మరిల్లు డైలాగ్ మాదిరి అంతా జోబైడెనే చేశాడంటూ గిడసబారిన ఆర్థిక స్థితిలో సంక్షోభంలో ఉన్న దేశం తనకు వారసత్వంగా వచ్చిందన్నాడు. ఎక్కడ చూసినా నేరాలు, యుద్ధాలు, గందరగోళం ఉన్న స్థితిలో పగ్గాలందుకున్న తాను పరిస్థితిని ఎన్నడూ, ఎవరూ చేయని రీతిలో, గతంలో ఎన్నడూ లేని విధంగా అమెరికాను పెద్దది, మెరుగైన, ధనవంతమైనదిగా మరోసారి మార్చాను అన్నాడు. ప్రపంచ చరిత్రలో గొప్పవాటిగా పరిగణించే మిలిటరీ చర్యలో ఒకటిగా వెనెజులా అధ్యక్షుడిని బందీచేశా. అమెరికాను చూసి ఇప్పుడు విరోధులు భయపడుతున్నారని చెప్పుకున్నాడు. గతంలో వియత్నాం నుంచి పారిపోయిన అమెరికన్లు మరోసారి అఫ్ఘనిస్తాన్‌లో అదే చేశారు. కట్టుబట్టలతో వెళ్లిపోతామంటూ తాలిబాన్‌లతో ప్రాధేయపడి ఒప్పందం చేసుకున్నది ఈ పెద్దమనిషే అన్నది దాస్తే దాగని సత్యం. మరోసారి దాడి చేస్తామని ప్రకటించి యుద్ధనౌకలను మోహరించటాన్ని చూసి నిజంగా భయపడితే రండి తేల్చుకుందాం అని ఇరాన్ అనగలదా? అమెరికాను గొప్పగా చేయటం తరువాత సంగతి, మరోసారి దిగజారుస్తున్నారని అంటున్నట్లు సర్వేలు చెబుతుంటే, ఆర్థిక వ్యవస్థను పటిష్టపరుస్తున్నట్లు నమ్మించేందుకు ట్రంప్ ఈ ప్రసంగంలో పూనుకున్నాడు. తొలి ఏడాది జీడీపీలో 122శాతంతో 38లక్షల కోట్ల డాలర్లకు చేరిన అమెరికా అప్పు ఈ పెద్దమనిషి రెండవసారి పదవీకాలం పూర్తయ్యే నాటికి 2028లో 48లక్షల కోట్లకు చేరనుందని అంచనాలు వెలువడుతుంటే పటిష్టం చేశానని జనం చెవుల్లో పూలు పెడుతున్నాడు. ఆర్థిక వ్యవహారాల నిర్వహణ సరిగా లేదని 57శాతం, పన్నుల విధింపు సమర్థనీయం కాదని 64శాతం మంది జనం అభిప్రాయపడుతున్నట్లు తాజా సర్వేలు వెల్లడించాయి. అమెరికా చరిత్రలో ఏ అధ్యక్షుడి పాలనలోనూ జరగని విధంగా ఒక ఏడాది వ్యవధిలో సామాన్య అమెరికన్లు రెండు సార్లు లక్షలాది మంది అతగాడి పాలనా విధానాలకు వ్యతిరేకంగా వీధులకు ఎక్కటాన్ని దాస్తే దాగుతుందా? గతేడాది కాలంగా చెబుతున్న అబద్ధాలనే మరోసారి తాజా ప్రసంగంలో వల్లెవేసిన ట్రంప్ గోబెల్స్‌ను అదర్శంగా తీసుకున్నాడు. విదేశాల్లో అమెరికా పౌరులకు భద్రతను పెంచా, పశ్చిమార్ధగోళంలో అమెరికా ఆధిపత్యాన్ని స్థాపించా అన్నాడు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని అధికారానికి వచ్చిన 24గంటల్లోనే నిలిపివేస్తానని ప్రగల్భాలు పలికాడు. అప్పు రేపు అని గోడమీద రాసినట్లుగా అదెప్పుడు పరిష్కారం అవుతుందో, ఎలా చేస్తాడో తెలియటంలేదు గాని యావత్‌లోకం నవ్వితే, 'ఎవరేమనుకుంటే నాకేటి సిగ్గు'అన్నట్లుగా ఎనిమిది యుద్ధాలను నిలిపివేశా అన్నాడు. అమెరికా చరిత్రలో 108 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేసి రికార్డు సృష్టించిన ట్రంప్ మన గురించి చెప్పకుండా ఉంటాడా! అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు వాయిదా వేసినట్లు మనదేశం చెప్పగా, తాను విధించిన పన్నులు చెల్లవని తీర్పు ఇచ్చినప్పటికీ అంతకు ముందు తనతో ఒప్పందాలు చేసుకున్న దేశాలన్నీ వాటికి కట్టుబడి ఉన్నాయన్నాడు. వాటితో తమదేశంలో ఉత్పత్తి రంగంలో 18లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు వస్తాయని ట్రంప్ చెప్పాడు. అమెరికాతో చర్చలు వాయిదా అంటూ నరేంద్రమోడీ సర్కార్ జనాన్ని మభ్య పెడుతున్నదా? అన్న అనుమానం కలుగుతోంది. పన్నులను చూపి బెదిరించిన కారణంగా అనేక యుద్ధాలు (ఆపరేషన్ సింధూర్ గురించి అదే చెప్పాడు) నిలిచినట్లు చెప్పాడు. ఇప్పటికీ మనదేశాన్ని అమెరికా బ్లాక్‌మెయిలు చేస్తూనే ఉంది. దానిలో భాగంగానే మన దేశం నుంచి ఎగుమతి చేసే సోలార్ వస్తువులపై 125.87శాతం దిగుమతి పన్ను విధిస్తున్నట్లు అమెరికా చెప్పింది. ఇలాంటి దేశం గురించి మన నేతలు భ్రమలు పెట్టుకున్నారా? లొంగిపోతారో చూద్దాం!

70 ఏళ్ల వెలుగుల చరిత్రకు సొంత కార్యాలయ భవనం లేని దుస్థితి

-సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమి ఉన్న 70 ఏళ్ల నుండి సొంత విద్యుత్ భవనం లేదు



ఫిబ్రవరి 26 (సూళ్లూరుపేట) మహాప్రభ

సూళ్లూరుపేట ప్రాంత ప్రజలకు విద్యుత్ సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖకు దాదాపు 70 ఏళ్ల చరిత్ర ఉంది. కాలక్రమేణా గ్రామాలు పట్టణాలుగా మారాయి, జనాభా పెరిగింది, పరిశ్రమలు ఏర్పడ్డాయి, ఆధునిక సదుపాయాలు విస్తరించాయి. కానీ ప్రజలకు నిరంతరం వెలుగులు పంచుతున్న ఈ శాఖకు మాత్రం ఇప్పటికీ సొంత కార్యాలయ భవనం లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయంగా మారింది. ప్రారంభ దశలో కొద్ది మంది సిబ్బందితో, పరిమిత వనరులతో ప్రారంభమైన విద్యుత్ విభాగం, నేడు వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాది కనెక్షన్లు, పరిశ్రమలు, వ్యవసాయ పంపులు నిర్వహించే స్థాయికి ఎదిగింది. సేవల విస్తృతి పెరిగినా, మౌలిక వసతులు మాత్రం అదే స్థాయిలో నిలిచిపోయాయి. అద్దె భవనాల్లోనే కార్యాలయాలు నడుపుతూ, పరిమిత స్థలంలో సిబ్బంది ఇబ్బందులు పడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. సొంత భవనం లేకపోవడంతో పత్రాల భద్రపరిచే వ్యవస్థ సరిగా లేకపోవడం, వినియోగదారులకు సరైన కూర్చునే సదుపాయం లేకపోవడం, సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరికరాలు అమర్చుకునే స్థలం లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి సొంత కార్యాలయ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. 70 ఏళ్లుగా వెలుగులు పంచుతున్న శాఖకు కనీసం ఒక సొంత చిరునామా ఇవ్వడం సముచితం కాదా అనే ప్రశ్న సామాన్య ప్రజల్లో వ్యక్తమవుతోంది.

వెలుగుల చరిత్రను గర్వంగా చెప్పుకునే ఈ శాఖకు, ఇప్పుడు అవసరం కొత్త భవనం రూపంలో ఒక స్థిరమైన ఆధారం. ప్రజల ఆశలు, సిబ్బంది అవసరాలు నెరవేర్చేలా త్వరితగతిన చర్యలు తీసుకుంటేనే ఈ దుస్థితికి ముగింపు పలికే అవకాశం ఉంది.

రఘునందన్ రావు కృషి వల్లే దుబ్బాక నుండి వేములవాడ బస్సు

దుబ్బాక నుండి చేగుంట రుట్లలో నూతన బస్సులు ప్రారంభం



దుబ్బాక – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

ఇటీవల ఆర్టీసీ ఎండి ని కలిసి దుబ్బాక బస్సు డిపోను పూర్తిస్థాయిలో పునరుద్దించాలని కోరిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, దుబ్బాక డిపో నుండి రెండు నూతన బస్సులు దుబ్బాక బస్ డిపో నుండి వేములవాడ ఒకటి, చేగుంటకు ఒకటి బస్సు సర్వీస్ లో తేదీ 27 -02 -2026 న ప్రారంభం అవుతున్నాయి. వేములవాడ బస్సు వయా ముస్తాబాద్, సిరిసిల్ల కాగా, చేగుంట బస్సు వయా భూంపల్లి, గా నడవబోతున్నాయి ఎంపీ రఘునందన్ రావు కృషివల్లే దుబ్బాక అన్ని రకాల విధమైన డెవలప్మెంట్ చేశారని, ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయన కృషివల్లే రోడ్లు మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీలు, దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం చాలా కృషి చేస్తున్న ఎంపీ వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అందరం కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం...

-కలెక్టర్ ను కలిసి వెల్కమ్ చెప్పిన జర్నలిస్టులు..
-శాలువాతో సన్మానించి పూల మొక్కతో స్వాగతం...



మెదక్ జిల్లా –26ఫిబ్రవరి (మహాప్రభ)

మీడియా ప్రతినిధులు,జిల్లా అభివృద్ధికి సహకరించాలని,మనం అందరం కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.కలెక్టర్ ఛాంబర్ లో తనను కలసిన మెదక్ జర్నలిస్టులతో కలెక్టర్ ప్రతిమా సింగ్ కొద్ది సేపు మాట్లాడారు.జిల్లా సబ్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేసిన అనుభవం తో జిల్లా అధికారుల టీం వర్క్ తో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతా నాని దీమావ్యక్తం చేశారు.సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను కలెక్టర్ కోరారు. జర్నలిస్టులు శాలువా తో సన్మానించి,,పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కంది, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు,రాజశేఖర్,సురేందర్ రెడ్డి, ఊశయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజు ఆధ్వర్యంలో రాములోరి తలంబ్రాలు

-108 కళాశాలతో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష
- రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు వెళ్లడం అదృష్టం అన్న భక్తులు
- రామకోటి రామరాజు సేవకు ఘన సన్మానం



దుబ్బాక – ఫిబ్రవరి 26 (మహాప్రభ)

భద్రాచల రాములోరి కళ్యాణానికి 108 కళాశాలతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కొండపాక లోని మార్కండేయ దేవాలయంలో గురువారం నిర్వహించారు. శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపల, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు 108 కళాశాలలో నింపి రామనామ స్మరణ చేసుకుంటూ గ్రామ పురవీధుల గుండా కాషాయ జెండాలు, కళాశాలతో భారీ ర్యాలీతో రామాలయం మరియు రుద్రేశ్వరాలయం చేరుకొని అక్కడి నుండి మార్కండేయ దేవాలయానికి చేరుకొని వడ్లను ఒలిచిన కార్యక్రమాన్ని ప్రారంభించారు, రామకోటి రామరాజు భక్తులచే 3 గంటలపాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఒలిచి తలంబ్రాలుగా మార్చారు. అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఈసారి కళ్యాణానికి 3 క్వింటల గోటి తలంబ్రాలు అందిస్తున్నానని రామకోటి రామరాజు తెలిపారు. అనంతరం భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు, మేము ఒలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని మొదటిసారిగా మా గ్రామానికి అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం మా గ్రామం నుండి భద్రాచల రాముని కళ్యాణానికి అందిస్తామన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలగజేసిన రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు మంతెన నాగరాజు, ఆనంద్, భరత్ కుమార్, యాదగిరి, చంద్రమౌళి, వెంకటేశం, రఘు, నవీన్, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి.

-మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.



మెదక్ జిల్లా,-26ఫిబ్రవరి (మహాప్రభ)
భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ప్రజలపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం రామాయంపేట పట్టణంలోని కోమటిపల్లిలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పున: నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు మెదక్ జిల్లా ప్రజలందరిపై నిండుగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొక్కు.ప్రవీణ్, చౌదరి చరిత,మద్దెల మాధవి రమేష్,నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, ఉమ మహేశ్వర్ , హస్నోదిన్, శ్రీకాంత్ సాగర్,శ్రవణ్ గౌడ్,పాతూరి.సాయి, శ్రీనివాస్ నాయక్, వంజరి మహేష్, పోల్కశీ నాగార్జున, రొయ్యల మధుకర్, మర్కు రాజు సాగర్, పోచమ్మల అశోక్, అల్లాడి వెంకటేష్, మేక్కొండ వంశీ సాగర్, సరాఫ్ నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి పెద్దమ్మ జాతర ఆహ్వాన పత్రిక



రామాయంపేట - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
రామాయంపేటలో 14వ తేదీ నుండి జరిగే పెద్దమ్మ జాతర,పెద్దమ్మకళ్యాణ ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి గురువారం రామాయంపేట పట్టణముద్ర సంఘు సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు,సుప్రభాత రావ్ లకు ఆహ్వాన పత్రికను అందించినట్లు పట్టణ ముదిరాజ్ సంఘు పెద్దలు తెలిపారు.

భక్తఅంజనేయ స్వామి దేవాలయ పునఃనిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి.



రామాయంపేట - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ రెండోవ వార్డు కోమటిపల్లిలో శ్రీశ్రీశ్రీ భక్తఅంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పునఃనిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు సీనియర్ నాయకులు సుప్రభాత రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, కౌన్సిలర్ మద్దెల మాధవి రమేష్, కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు బానప్ప నర్సారెడ్డి,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యం రెడ్డి,పట్టణ మరియు మండల నాయకులు శ్యామ్ రెడ్డి, మంగలి బాలు,బాసం శీను, సుధాకర్ రెడ్డి,మద్దూరి భానుచందర్ సతీష్ సల్మాన్ నవాత్ మహేష్, గూగుల్ శీను నాయక్,అల్లాడి వెంకటి శ్రీకాంత్, రమణ, వంశీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట ఇంచార్జ్ ఆర్డీవోగా విదేవేందర్ రెడ్డి బాధ్యతలు



ఫిబ్రవరి 26 (సూళ్లూరుపేట) మహాప్రభ
సూళ్లూరుపేట: తిరుపతి కలెక్టరేట్‌లో ప్రత్యేక ఉప కలెక్టరుగా సేవలందిస్తున్న వి. దేవేందర్ రెడ్డిని సూళ్లూరుపేట ఇంచార్జ్ ఆర్డీవోగా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరిపాలనను పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రజలకు వేగవంతమైన మరియు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో సమర్థవంతమైన చర్యలు తీసుకుంటానని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చేస్తానని తెలిపారు.

కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా వేడుకలు.



హైదరాబాద్ 26 ఫిబ్రవరి (మహాప్రభ)
చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మోమిన్‌పేట్ మండల అధ్యక్షుడు ఆషీ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి , నరోత్తం రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి రమేష్ , రాఘవేందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి , రంగారెడ్డి , బీజేవైఎం జిల్లా ఆర్ టీ ఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి , రాళ్లగుడపల్లి సర్పంచ్ వరద్య మహిపాల్ మరియు కార్యకర్తలు సాయిరాం, నాగేష్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



దేవరకొండ - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనములు జిల్లాస్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ నేరడుగము మాజీ ఎంపీపీ దిక్కు నాయక్ సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ బాబు నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి.



మెదక్ జిల్లా -26ఫిబ్రవరి (మహాప్రభ)
పాపన్నపేట మండలం నామపూర్ గ్రామానికి చెందిన రైతు నర్సింహులు ప్రమాదవశాస్తూ విద్యుత్ షాక్ తో పొలం వద్ద బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి గురువారం నామాపూర్ గ్రామానికి చేరుకొని నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ షాక్ తో నరసింహులు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.అనంతరం రూ 5 వేలు ఆర్థిక సాయం చేశారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.



మెదక్ జిల్లా -26ఫిబ్రవరి (మహాప్రభ)
గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశమందిరంలో రోడ్డు రవాణా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించి,ప్రజల్లో రోడ్డు రవాణా పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, బైక్ నడిపేవారు హెల్మెట్ పెట్టుకొని వాహనం నడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాయిపల్లెకు బస్సు సౌకర్యం కల్పించండి..!



దుబ్బాక - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు మల్లాయిపల్లె లో బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతూ1వ వార్డు నివాసి కొంపేల్లి రచన శ్రీ తండ్రి కొంపల్లి రాజు, బిజెపి నాయకులు మహిపాల్ మొదలైన వారు దుబ్బాక ెజ డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొంపల్లి రచన శ్రీ, కొంపల్లి రాజు మాట్లాడుతూ, " మా వార్డులో బస్సులు రావడం లేదు, విద్యార్థులు కళాశాలలకు, ప్రజలు దుబ్బాక, సిద్దిపేట్ లకు వెళ్లేందుకు భారీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు సౌకర్యాలు కల్పించడం ద్వారా సమస్య పరిష్కారమవుతుంది, అని అన్నారు. ఆర్ టీసి అధికారులు త్వరగా సానుకూల చర్యలు తీసుకోవాలని కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి..



మెదక్ జిల్లా -26,ఫిబ్రవరి, (మహాప్రభ)
పాపన్నపేట్ మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీశైలం వివాహం మమతతో గురువారం రామతీర్థం లో గ్రామంలో ఘనంగా జరిగిది.ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎరుకల.భూమయ్య కుమార్తె నిశ్చితార్థంకు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,పాపన్నపేట్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి. జగన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ గురుమార్తి గౌడ్, నాయకులు సోములు, దుర్గయ్య, బాబా గౌడ్,అంటోని,మాణిక్య రెడ్డి,చంద్రశేఖర్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిగరెట్, పాన్ మసాలా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్



కరీంనగర్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
కరీంనగర్ నగరంలో సిగరెట్, పాన్ మసాలాలను ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ రేట్లకు విక్రయిస్తున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు ఆరోపించారు. అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి అమ్ముతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణయించిన ధరలకు మించి విక్రయించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, ఇది బ్లాక్ దందా కిందికి వస్తుందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే దుకాణాలపై తనిఖీలు చేసి, అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పసిపాప మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫార్వర్డ్ బ్లాక్ డిమాండ్



కరీంనగర్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
: నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో పసిపాప మరణానికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఈ ఘటనపై మౌనం ఎందుకు వహిస్తున్నారో ప్రశ్నిస్తూ, సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారే కావడం వల్ల అరెస్టులో జాప్యం జరుగుతోందా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజల ప్రాణాలకు విలువలేదా అని ప్రశ్నించారు.

పల్లె చెరువు అభివృద్ధి పనుల పరిశీలన



హుస్నాబాద్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
హుస్నాబాద్‌లోని ఆరేపల్లికొండాపూర్ దారిలో గల పల్లె చెరువు అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వరూప రవీందర్ పరిశీలించారు. చెరువు కట్టను పటిష్టం చేయడానికి సిమెంట్ గోడ నిర్మాణం, ముళ్లపదలు చెట్ల తొలగింపు పనులు జరుగుతున్నాయి. గతంలో మూడు మీటర్ల వెడల్పు ఉన్న కట్టను ఆరు మీటర్ల వెడల్పుతో ఆధునీకరించడం జరుగుతుండగా, కౌన్సిలర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కట్ట ఆధునీకరణతో పాటు మట్టి రోడ్డుపైకి రాకుండా తగిన ఏర్పాట్లు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పనులకు రాష్ట్ర బీసీ రోడ్డు రవాణా శాఖ మంత్రి గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ రూ. 2.79 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు యువత పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు



కరీంనగర్ రూరల్,- ఫిబ్రవరి 26 (మహాప్రభ)
కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్‌కు చెందిన దుండుగోల రవి, మ్యాదరవేణి రాములు తమ ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుబడ్డారు. బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ట్రాక్టర్లను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం కోర్టుకు పంపించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

నాలా పనులు సరూర్‌నగర్ చెరువులోకి మళ్లించాలి.

మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి





గడ్డిఅన్నారం- ఫిబ్రవరి 26 (మహాప్రభ)
గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు ముఖ్యంగా శ్రీకోదండరాం నగర్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ వంటి కాలనీలు గతంలోనే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో 1200 ఎంఎం సామర్థ్యంతో నిర్మిస్తున్న కొత్త నాలాను నేరుగా ప్రధాన నాలాకు అనుసంధానం చేయడం వల్ల భారీ వర్షాల సమయంలో నీటి ఒత్తిడి పెరిగి ప్రజలు తీవ్రమైన వరద ముంపు సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలనీవాసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నాలాను గడ్డిఅన్నారం ప్రధాన నాలాకు కలపవద్దని డిమాండ్ చేయగా, అధికారులతో జరిగిన చర్చల అనంతరం జరుగుతున్న నాలా పనులను సరూర్‌నగర్ చెరువులోకి మళ్లించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయించారు. గత కొన్ని రోజులుగా సరూర్‌నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న నాలా పనులపై నాతోపాటు పర్యవేక్షణలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు అందించిన కాలనీవాసులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజల భద్రత, పారదర్శక పాలన, మరియు శాశ్వత పరిష్కారాల కోసం తన పోరాటం కొనసాగుతుందని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టాలంటే అవగాహన అవసరం

సీపీ గౌష్ ఆలం



హుజూరాబాద్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ):
రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం సింగపూర్ కిట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'అరైవ్--అలైవ్' అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, వీటిలో ఎక్కువ శాతం సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగం లేకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాల వల్లే జరిగాయని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులే ఉండటం గమనార్హమని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్--హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ ప్రత్యేక నిఘా, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన అరైవ్--అలైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అలవరచుకోవాలని సూచించారు. విద్యార్థులందరితో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులకు సహకరించిన ఎన్‌సిసి క్యాడెట్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ శాఖ సమన్వయంతో లెర్నింగ్ లైసెన్స్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వేణు, ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, కళాశాల ప్రిన్సిపాల్ కె. శంకర్, ఎస్సైలు శేఖర్ రెడ్డి, స్వాతి కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

-- అండేకార్ యాదిలాల్



ఆమనగల్, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అలంపూర్ నుండి చలో సెక్రటేరియట్ ముట్టడి కోసం పాదయాత్ర చేస్తున్న అలంపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులను గురువారం ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ పాలమాకుల వద్ద కలిశారు. పాదయాత్ర చేస్తున్న న్యాయవాదులను పూలమాలలు, శాలువాలతో సత్కరించిన ఆయన మాట్లాడుతూ, "న్యాయవాదుల రక్షణ చట్టం అమలు జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అదేవిధంగా కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షను ఆమనగల్ న్యాయవాదులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ దీక్షకు ఆమనగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, లక్ష్మణ శర్మ, మల్లేపల్లి జగన్, చిందం కృష్ణయ్య, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, రామకృష్ణ, శివకుమార్, జంగయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, మధు, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట పురపాలక సంఘం బడ్జెట్ ఆమోదం



సిద్దిపేట, - ఫిబ్రవరి 26 (మహాప్రభ)
సిద్దిపేట పురపాలక సంఘం 2026--27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 181.99 కోట్ల అంచనాల బడ్జెట్‌ను ఆమోదించింది. జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్రావ్ బడ్జెట్ వివరాలు ప్రవేశపెట్టగా, కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2026--27 సంవత్సరానికి మొత్తం ఆదాయం రూ. 181 కోట్లు 99 లక్షల 50 వేలుగా అంచనా వేయగా, వ్యయం రూ. 181 కోట్లు 93 లక్షలు. మిగులు రూ. 6.10 లక్షలు. సాధారణ ఆదాయం రూ. 52.96 కోట్లు, సాధారణ వ్యయం రూ. 52.93 కోట్లు కేటాయించారు. వీటిలో వెనుకబడిన మురికివాడలు, విలీన గ్రామాల అభివృద్ధికి రూ. 2.73 కోట్లు కేటాయించారు. అదనంగా, సాధారణ బడ్జెట్‌లో 10 శాతం అయిన రూ. 5.29 కోట్లు హరిత బడ్జెట్‌కు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఆదాయ--వ్యయాలను సమగ్రంగా ప్రతిపాదించడం జరిగిందని, ప్రభుత్వ ఆమోదం కోసం పంపనున్నట్లు తెలిపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన మున్సిపల్ చైర్పర్సన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు అభినందనీయులని పేర్కొన్నారు.

బిజినెస్

ఫ్లాగ్ డే ఫండ్‌కు ఎస్బీఐ.. రూ.53 లక్షల విరాళం



హైదరాబాద్, ఫిబ్రవరి 26

సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్‌కు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ రూ.53 లక్షల విరాళం ఇచ్చింది. బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్.. గురువారం లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ఈ మేరకు చెక్కును అందించారు.కాగా, గవర్నర్ సాయుధ దళాల జెండా దినోత్సవ నిధి చైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కెప్టెన్ శ్రీనివాసులుతోపాటు సైనిక్ వెల్ఫేర్ విభాగం, ఎస్బీఐ హైదరాబాద్ సరిల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తు బంగారమే!.. దీర్ఘకాలంలో పసిడి పరుగో.. పరుగు

ఒడిదుడుకుల్లో ఇతర పెట్టుబడి సాధనాలు
మోతీలాల్ ఓస్వాల్ తాజా నివేదిక

ముంబై/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
మదుపరులకు భవిష్యత్తు అంతా బంగారుమయమే. అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొన్న విపత్కర పరిణామాలు.. పుత్తడిపై పెట్టుబడులను దీర్ఘకాలంలో ఆకర్షణీయం చేస్తాయంటున్నారు మరి. పసిడి వంటి విలువైన లోహాలపై ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎంవోఎఫ్ఎస్ఎల్) తాజాగా ఇచ్చిన త్రైమాసిక నివేదిక ప్రకారం.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ మున్ముందు పెద్ద ఎత్తున రాబడులను ఇవ్వగలవని తెలుస్తున్నది.

తగ్గిన పసిడి, వెండి ధరలు

దేశీయ విపణిలో గురువారం పసిడి, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి ధర



రూ.1,300 పడిపోయి రూ.1,62,900 వద్ద స్థిరపడింది. కిలో వెండి రేటు రూ.7,400 క్షీణించి రూ.2,70,500 దగ్గర నిలిచింది. ట్రేడర్లు లాభాల స్వీకరణకు దిగడం, అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలే ఇందుకు కారణమని బులియన్ మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం పుత్తడి రూ.800 దిగి రూ.1,47,600గా ట్రేడైంది. కాగా, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 5,176.21 డాలర్లుగా, సిల్వర్ 87.28 డాలర్లుగా ఉన్నాయి.

దీర్ఘకాలంలో చూసినైట్టెతే బంగారంపై పెట్టుబడులకు ఢోకా లేదు. అంతర్జాతీయంగా డాలర్ ఆధారిత ఆస్తులు క్రమేణా తరిగిపోతున్నాయి. అలాగే భౌతిక రూపంలో బంగారం సరఫరా పరిమితంగానే ఉండగలదు. దీంతో డిమాండ్‌కు తగ్గట్టుగా లేక మార్కెట్‌లో ధరలు పైస్థాయిల్లోనే కదలాడగలవు. ఔన్స్ గోల్డ్ 5,000 డాలర్లుగానే ట్రేడయ్యే వీలున్నది.

ఇక లైఫ్ సైకిల్ ఫండ్స్.. సెబీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ గురువారం మ్యూచువల్ ఫండ్ పథకాల వర్గీకరణలో సవరణలు చేసింది. ఈ క్రమంలోనే లైఫ్ సైకిల్ ఫండ్స్‌ను పరిచయం చేసింది. అలాగే సొల్యూషన్ ఓరియెంటెడ్ స్కీముల కేటగిరీని తీసేసింది. మదుపరుల ప్రయోజనాల రక్షణార్థం మరికొన్ని నిర్ణయాలను కూడా తీసుకున్నది. పథకం పేర్లలో ఎక్కువ రాబడులను చూపించడం వంటి వాటిని నిరోధించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టింది.కాగా, ఈక్విటీ, డెట్, హైబ్రిడ్, లైఫ్ సైకిల్, ఇతరత్రా స్కీములు (ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీములు, ఇండెక్స్ ఫండ్స్ వంటి ప్యాసివ్ స్కీములు లేదా ఎక్సేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (ఈటీఎఫ్) అంటూ 5 కేటగిరీలను సెబీ తమ సర్క్యులర్‌లో ఈ సందర్భంగా పేర్కొన్నది. ఇక లైఫ్ సైకిల్ ఫండ్స్ అనేవి ఓపెన్-ఎండెడ్ స్కీములు.



ఇవి ముందుగా నిర్ణయించిన మెచ్యూరిటీ వ్యవధులతో ఉంటాయి. ఈక్విటీ, డెట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (ఇన్విట్స్), ఎక్సేంజ్ ట్రేడెడ్ కమోడిటీ డెరివేటీవ్స్ (ఈటీసీడీలు), గోల్డ్/సిల్వర్ ఈటీఎఫ్‌లలో మదుపరుల లక్ష్యాలనుబట్టి వ్యూహాత్మక పెట్టుబడులకు అనువుగా ఉంటాయి. 5 ఏండ్ల నుంచి 30 ఏండ్లదాకా మెచ్యూరిటీలను ఎంచుకోవచ్చు. దీంతో మదుపరులకు లాభదాయకంగా మార్కెట్ నిపుణులు లైఫ్ సైకిల్ ఫండ్స్‌ను విశ్లేషిస్తున్నారు. ఇదిలావుంటే సోషల్ మీడియా వేదికలపై పోస్టులు పెట్టేటప్పుడు తమ పరిధిలోని సంస్థలు, ఏజెంట్లు వారి రిజిస్ట్రేషన్ నెంబర్లనూ పెట్టాలని సెబీ ఆదేశించింది.మోసపూరిత ప్రకటనలకు కళ్లెం వేసేందుకే ఇది అన్నది. కాగా, డెలివరీ, సెటిల్మెంట్ ఫ్రేమ్‌వర్క్, వ్యవసాయ కమోడిటీ డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ప్రస్తుత రెగ్యులేటరీ నిబంధనల సమీక్షకు ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులు సెబీ చైర్మన్‌కు తమ నివేదికల్ని సమర్పించాయి. మరోవైపు మ్యూచువల్ ఫండ్ పథకాల్లోని భౌతిక బంగారం, వెండి విలువల్ని లెక్కించే పద్ధతుల్ని సెబీ సవరించింది. స్టాక్ ఎక్సేంజీలు ప్రకటించే స్పాట్ ధరల్ని ప్రామాణికంగా తీసుకోవాలన్నది. కాగా, తమ పేరుతో సెక్యూరిటీ ట్రాన్జాక్షన్ ట్యాక్స్‌ను చెల్లించాలంటూ వచ్చే డిమాండ్లను ఇన్వెస్టర్లు నమ్మవద్దని సెబీ సూచించింది.

స్పోర్ట్స్

సెమీస్‌లో సఫారీలు.. వెస్టిండీస్‌పై భారీ విజయం..

మార్క్మ్ కెప్టెన్ ఇన్నింగ్స్



అహ్మదాబాద్:
పొట్టి ప్రపంచకప్‌లో టైటిలే లక్ష్యంగా ఆడుతున్న దక్షిణాఫ్రికా అపజయమన్నదే లేకుండా సాగుతున్నది. గ్రూప్-1లో భాగంగా అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఆ జట్టు.. 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో దక్షిణాఫ్రికా సారథి ఎయిడెన్ మార్క్మ్ (46 బంతుల్లో 82 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు క్వింటన్ డికాక్ (24 బంతుల్లో 47, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), రియాన్ రికెల్టన్ (28 బంతుల్లో 45, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో 16.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఊదేసింది. మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు.. లుంగి ఎంగిడి (3/30), రబాడా (2/22), బాష్ (2/31) ధాటికి 83 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయినా లోయరార్డర్‌లో రొమారియా షెఫర్డ్ (37 బంతుల్లో 52 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), జేసన్ హోల్డర్ (31 బంతుల్లో 49, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆదుకోవడంతో 176/8 రన్స్ చేసింది. మార్క్మ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' లభించింది.

ఓపెనర్ల దంచుడు

బౌండరీతో ఛేదనను ప్రారంభించిన సఫారీల విజయం పవర్ ప్లేలోనే దాదాపుగా ఖాయమైంది. మార్క్మ్ తొలి బంతి నుంచే దంచుడు మంత్రాన్ని జపించగా క్రీజులో కుదురుకున్నాక డికాక్ కూడా అదే బాటలో నడిచాడు. జోసెఫ్ 6వ ఓవర్లో అతడు.. 6, 4, 6తో అలరించాడు. మోటీ ఓవర్లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఛేజ్ 8వ ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. చివరి బంతికి హోల్డర్ చేతికి చిక్కడంతో 95 పరుగుల వద్ద సఫారీలు తొలి వికెట్ కోల్పోయారు. మోటీ ఓవర్లో సింగిల్‌తో 27 బంతుల్లోనే మార్క్మ్ ఈ టోర్నీలో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఛేజ్ ఓవర్లో మార్క్మ్ రెండు, రికెల్టన్ ఒక సిక్స్ బాదడంతో లక్ష్యానికి చేరువైన ఆ జట్టు.. హోల్డర్ 17వ ఓవర్లో బౌండరీతో ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది.

లోయరార్డర్ ఆదుకోవడంతో..

ఎంగిడి, రబాడా ధాటికి విండీస్ టాపార్డర్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. హోప్ (16), కింగ్ (21), హెట్‌మెయర్ (2), పావెల్ (9), ఛేజ్ (2), రూథర్‌ఫర్డ్ (12) దారుణంగా నిరాశపరిచారు. 10.2 ఓవర్లలో 83 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్.. పోరాడగలిగే స్కోరు చేసిందంటే అది హోల్డర్, షెఫర్డ్ చలవే. ఈ ఇద్దరూ సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి 8వ వికెట్‌కు 57 బంతుల్లోనే 89 రన్స్ జోడించారు.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 20 ఓవర్లకు 176/8 (షెఫర్డ్ 52*, హోల్డర్ 49, ఎంగిడి 3/30, బాష్ 2/31);
దక్షిణాఫ్రికా: 16.1 ఓవర్లకు 177/1 (మార్క్మ్ 82*, డికాక్ 47, ఛేజ్ 1/46)

మానవ్, మానుష్ ముందంజ.. డబ్ల్యూటీటీ గ్రాండ్ స్మాష్‌లో సరికొత్త చరిత్ర



ఢిల్లీ:
భారత యువ ప్యాడ్లర్ ద్వయం మానవ్ ఠక్కర్, మానుష్ షా సరికొత్త చరిత్ర సృష్టించింది. సింగపూర్‌లో జరుగుతున్న డబ్ల్యూటీటీ సింగపూర్ స్మాష్ టోర్నీలో ఈ జోడీ సెమీస్ చేరింది. బుధవారం జరిగిన క్వార్టర్స్ పోరులో ప్రపంచ ఐదో ర్యాంకు జోడీ అయిన మానవ్, మానుష్.. 3-0 (11-8, 11-9, 11-9)తో మార్టిన్ అలెగ్రో-అడ్రియన్ రసెన్‌ఫోస్ (బెల్జియం)ను చిత్తుచేశారు.వీరి జోరుకు 27 నిమిషాల్లోనే ప్రత్యర్థి మట్టికరిచారు. తద్వారా డబ్ల్యూటీటీ గ్రాండ్ స్మాష్ చరిత్రలో భారత్ నుంచి సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో సెమీస్ చేరిన తొలి ప్యాడ్లర్లుగా మానవ్, మానుష్ రికార్డు సృష్టించారు. కాగా మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మానుష్, దివ్య చిటాలె జంట పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది.

మయాంక్ శతకం.. నబీ జోరుతో కర్ణాటక టాపార్డర్ కుదేలు

హుబ్లీ:
రంజీ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో భారీ స్కోరు చేసిన జమ్మూకశ్మీర్ బంతితోనూ అదరగొడుతున్నది. ఆ జట్టు స్టార్ పేసర్ అకిబ్ నబీ (3/32) పేస్ జోరుకు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న కర్ణాటక మూడో రోజు తడబడింది. నబీ ధాటికి 57 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయిన ఆ జట్టును ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (207 బంతుల్లో 130 నాటౌట్, 17 ఫోర్లు) ఆదుకున్నాడు. మయాంక్ పోరాటానికి శ్రేయాస్ గోపాల్ (27), కృతిక్ కృష్ణ (27 నాటౌట్) తలో చేయి వేయడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి కర్ణాటక



69 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 220 రన్స్ చేసింది.టీమ్‌ఇండియాకు ఆడే స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (13)ను ఔట్ చేసి కర్ణాటకకు తొలి షాకిచ్చిన నబీ.. 18వ ఓవర్లో కరుణ్ నాయర్, స్మరణ్ రవిచంద్రన్‌ను డకౌట్ చేశాడు. ఈ క్రమంలో మయాంక్.. గోపాల్, కృతిక్‌తో కలిసి ఆ జట్టును ఒడ్డున పడేసే యత్నం చేస్తున్నాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 364 పరుగులు వెనుకబడే ఉంది. అంతకుముందు జమ్మూకశ్మీర్ మొదటి ఇన్నింగ్స్‌లో 584 రన్స్‌కు ఆలౌట్ అయింది.

అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది



రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.



హాట్ గ్లామర్‌తో రెచ్చిపోయిన రెజీనా కసాండ్రా..



ఒక్కటైన విజయ్ దేవరకొండ– రష్మిక మందన్న

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని ITC మెమెంటోస్ (ఎకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు.విజయ్ దేవరకొండ– రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.

పర్సనల్ లైఫ్‌లోనూ కియారా సక్సెస్

సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది. అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది.కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది.కియారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది. షేర్షా సినిమా షూటింగ్ టైమ్‌లో వీరి మధ్య ప్రేమ చిగురించింది. ఇప్పుడు వీరిద్దరికి కుమార్తె పుట్టింది. ప్రస్తుతం కియారా ఫ్యామిలీ బాంద్రాలో నివసిస్తోంది. ఈమె తన పర్సనల్ లైఫ్ అప్‌డేట్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది

ఇంతవరకూ ఒక్క హిట్టు పడలేదు



ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ - సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com